# సుశీల

యం.జి. రామారావు



"ఆఫీసరు — ?

పళ్ళు పటపట లాడాయి

కళ్ళు మరింత ఎరుపుకు తిరిగాయి.

ఏంవిటో-వాడి గొప్ప ?

అతనూ ఒకడికింద తొత్తే ?

అయితేనేం - తనపై ఉద్యోగి

ఆడపిల్లలు అధికార పిల్లుల వాత పడకుండా, ఉద్యోగాలు చెయ్యడం మసాధ్యమేనని నిరూపించింది పంచాయితీ రాజ్య వ్యవస్థలో బయట తిరుగుతూ ఉద్యోగం చెయ్యడం విగ్రహించుకు రాగలగడం కష్టమైనా అధికార. అనధికార ప్రముఖుల కామదృష్టులనించి తప్పించుకో గలగడం అసాధ్యమైనా నెగ్గుకొచ్చింది

ఆఫీసరు దున్నపోతు-ఛీ ఏంమనిషి ? నల్లగా తుమ్మదుంగలా శరీరం త్రాగుబోతులా ఎర్రటి చికిలి కళ్లు కొండముచ్చులా ముఖం మీదికి పడ్డ బిరుసుజుట్టు దొంగచూపులు

కాని - ఆఫీసరు

ఆ అధికారం తప్ప మరో అర్హత లేదు.

ఆడ ఆకారంలో ఉన్న మనిషి అతణ్ణి అంగీకరించలేదు :

కాని - తాను ఒప్పుకుంది

తానే ననేమిటి - కామాక్షి సుభద్ర సరళ సత్యవతి కమల - యింకా చాలమంది ఒప్పుకున్నారు ఓడిపోయారు.

యిప్పుడు - ?

వాళ్ళు హాయిగా తిరుగుతున్నారు

డ్యూటీ చెయ్యక్కర్లేదు నైట్‌హాల్టులు ఉండక్కర్లేదు క్యాంపులు తిరగక్కర్లేదు

వారాని కోసారి ఆఫీసర్ని కలుస్తారు చిరునవ్వు చిందిస్తారు పైటసర్దుకుంటారు - అంతే - తిరిగొచ్చేస్తారు

వాళ్ళ డ్యూటీని ఎవ్వరూ చెక్ చెయ్యరు.

వాళ్ళ డైరీలు ఎవ్వరూ పరీక్ష చెయ్యరు.

వాళ్ళేం చేస్తున్నారో ఎవ్వరికీ అక్ఖర్లేదు.

కాని —

వాళ్ళ టి ఏ. బిల్లులు పాసవుతాయి

వాళ్ళ ఎఫ్. టి. ఎ లు కోతపడవు

వాళ్ళ జీతాలు సక్రమంగా అందిపోతాయి

వాళ్ళకి అడ్వాన్సులు అడక్కుండానే చేతికొస్తాయి

వాళ్ళు సెలవులు పెట్టక్కర్లేదు

వాళ్ళు పర్మిషన్ లేకుండానే నిర్ణీతహద్దులు దాటి బయటికెళ్ళవచ్చును.

వాళ్లు పితూరీలు చెప్పవచ్చు పితలాటకాలు పెట్టవచ్చు. యింక్రిమెంట్లు ఆపు చెయ్యించవచ్చు సెలవు మంజూరు కానియ్యకుండా చెయ్యవచ్చు. ఆఫీసు బంట్రోతుల్ని కుక్కలా వెంట తిప్పుకోవచ్చు- ఏమైనా చెయ్యవచ్చు

వాళ్లు అంతరాత్మ చంపేసుకున్నారు.

వాళ్లు మానవత్వాన్ని వదిలేసుకున్నారు.

ఆ బాపతు జీవితానికి అలవాటు పడిపోయారు. బాధలు తొలగించుకోవడానికి దగ్గరదారి వెతుక్కున్నారు. సుఖ జీవితానికి మానాభిమానాలు పణంగా ఒడ్డేశారు

ఇలా అనుకుంటుంది సుశీల.

తాను అలా చెయ్యదు.

చెయ్యకూడదు.

అందరిలాగా జారిపోకూడదు.

నీతిగా బ్రతుకు సాగించాలి.

నిజాయితీగా ఉద్యోగం చేయాలి.

అది ముళ్ళదారని తెలుసు అయినా అదే తనకి నచ్చింది ఈ దారినించి ఏమైనా మళ్ళకూడదు భయపడి వెనుదిరగకూడదు

అనే అనుకుంది—

కాని - జరిగింది ? -

ఎందుకలా జరిగిందో తనకు తెలుసు. తన ఆదర్శాలని అంతరాత్మని, ఎందుకు బలిచెయ్యాలిసి వచ్చిందో తాను ఎన్నటికి మర్చిపోలేదు.

ఆరేళ్ళుగా తన ఉద్యోగం ఖాయం చెయ్యబడలేదు. యింక్రిమెంట్లు కలపబడలేదు ఈ ప్రపంచంలో మిగిలిన పెద్దదిక్కు. తన తల్లి-మంచంలో తీసుకుంటున్నప్పుడు తండ్రి చేసిన అప్పులు తలనిండుకు ముంచగా పేదరికంలో బెంగతో చనిపోయినప్పుడు పెట్టిన సెలవు ఇంతవరకూ ఆఫీసు నుంచీకదల్లేదు రెండు ఎక్స్‌ప్లనేషన్లు మూడుఛార్జిలు పెండింగులో ఉన్నాయి. నాలుగు నెలలనించి ఎఫ్ టి ఎ చేతికి రాలేదు

చెల్లాయికి అంతుచిక్కని జబ్బు

పేదవాళ్ళకి మాత్రమే వచ్చే అపురూపమైన జబ్బు

జనరల్ హాస్పిటల్లో పరీక్ష చెయ్యించాలి.

సెలవు కావాలి.

ఎలా ?

బంట్రోతు బాపిరాజు అన్నాడు. ఈ రోజుల్లో యిటువంటి వన్నీ పెట్టుకుంటూర్చుంటే కష్టమమ్మా అని ఒక్క కడగంటి చూపుతో ఒక్క చిరునవ్వుతో ఒక్కరాత్రి ఆమోదంతో వలలాంటి యిబ్బందులన్నీ వదిలిపోతాయి అనుభవంమీద చెప్పిన మాటగా అది నిజమే కావచ్చు

కాని —

తాను అంగీకరించలేకపోయింది

ఎలా అంగీకరించగలదు

నిప్పులాంటి వంశం తనది.

ఏవో యిబ్బంది లొచ్చాయని, కష్టాలు చుట్టుముట్టాయని, తప్పుదారి ఎలా తొక్కగలదు? పరమ

పవిత్రమూర్తి కుమార్తెగా, మార్గదర్శకురాలైన అక్కగా ఎలా మనగలుగుతుంది? పళ్ళ బిగిని నెట్టుకొస్తూంది.

ఎంతకాలం?

అంతంటూ ఉంటుందన్న ఆశ కనీసం అమదల దూరాన్నైనా కనిపిస్తే ఓర్చుకోవచ్చు. సహించవచ్చు కాని సహనానికికూడ హద్దుంటుంది.

ఈ ఘర్షణలో సుశీల నలిగిపోయింది.

ఈ తుఫానులో సుశీల అల్లల్లాడిపోయింది.

చావాలనుకుంది కాని చావలేదు చావంటే అంత సులువుకాదు.

తన ముద్దుచెల్లెల్ని పెద్దచేసి ఒక ఇంటిదాన్ని చెయ్యాలని- ఎప్పటికైనా తాను సుఖపడాలని సంసారమంటూ ఏర్పర్చుకొని భర్తతో పిల్లలతో ఇల్లు కలకలలాడితే చూసుకొని సంతోషించాలని పెంచుకున్న ఆశ చావలేదు

ఉదయమే బాపిరాజు కబురుతెచ్చాడు.

అయ్యగారు ఇన్స్పెక్షన్‌కి వెడుతున్నారు '

ఆదరాబాదరాగా పరిగెత్తింది

సాయంత్రం వరకూ యిన్స్పెక్షన్ సాగింది. తిట్లు చాటభారతమంత రికార్డు తయారైంది.

చీకటి పడింది

కారుమేఘాలు కమ్ముకొస్తున్నాయి

హెచ్చరికగా పిడుగులు పడుతూన్నాయి.

నైట్‌హాల్టన్నారు. రహదారి బంగళాలోమకాం.

అన్నీ ముందే అనుకుని వచ్చినట్టున్నారు

సుశీల మనసులో యివేం లేవు

రాబోయే ప్రమాదాల లిస్టు బుర్రలో గిర్రున తిరుగుతూంది

మరో చార్జిషీటు

తగలబడిపోతూన్న పర్సనల్ ఫైలు.

ఎప్పటికీ ఖాయంకాని ఉద్యోగం.

మరో గ్రూపుకి ట్రాన్స్‌ఫర్.

స్టాఫ్ మీటింగ్‌లో అల్లరి.

పై అధికార్లకి అసమర్ధురాలని రిపోర్టు.

అన్నం నోటికి వెళ్ళలేదు. ఆలోచనతో కూర్చుంది అంతకంటే ఏంచెయ్యాలో తోచలేదు.

నెమ్మదిగా బాపిరాజు వచ్చాడు అడక్కుండానే ప్రారంభించాడు. అన్ని తాను చక్కబెడుస్తానన్నాడు

సుశీల సమాధానం చెప్పలేదు

ఇటువంటి అవకాశం మళ్ళీరాదన్నాడు. మూడో కంటికి తెలియదన్నాడు

ఆ మాటల కర్థాలు తనకు బోధపడ్డాయి

ఏదో చెప్పబోయింది.

కాటికలాంటి దట్టమైన కారుచీకటి- బయట గాలివర్షం.

పెనుగాలికి చెట్లన్నీ తలలువంచి రోదిస్తున్నాయ్. రహదారిబంగళాలో ఏడవ నెంబరు గదిలో దీపం మిణుకు మిణుకు మంటున్నది. అధునాతన నాగరికత పులుముకున్న గది. ఎక్కడో ఒక పిడుగు పడింది.

బాపిరాజు వినిపించుకోకుండా పరిగెత్తాడు వద్దు

# ఆసక్తిగొలిపే అద్భుతాలు

## రావణాసుర కాష్ఠం

రావణాసురుడి కాష్ఠం ఆరటమంటూ వుండదని మన కోనానుడి ఉంది అయితే అది మన కెవరికి కనిపించదు కాబట్టి దాని విషయాన్నలా ఉంచి 2000 ఏండ్లుగా రగులుతున్న మరో మంటనుగురించి తెలుసుకుందాం.


తజిక్ సోవియట్ రిపబ్లిక్‌కు చెందిన పాన్‌దర్యా లోయలోని రవాత్ పర్వతం రెండు వేల ఏళ్ళుగా సెగలూ పొగలూ కక్కుతూ యీనాటికీ మండుతూనే వుంది ఆ మంట నానాటికీ ఎక్కువవుతున్నది కూడా ఈ గుహ



ఒక పెద్ద బొగ్గుగని. ఒక కిలోమీటరు వెడల్పున 25 కిలోమీటర్ల పొడుగున ఉన్న యీ బొగ్గుగనిలో ఆదిమ మానవులు కర్రతో కర్రను రాసి అంటించిన ఆరణి (ని) మంటయే నేమో యిది వరదలకూ వానలకూ ఏర్పడిన వీటల ద్వారా యీబొగ్గుగనిలోకి చల్లనిగాలి వీస్తోంది ఈ మంటను ఆర్పటం దాదాపు అసాధ్యమేనని భూశత్వశాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

## సరస్తీరాన షెల్లు కొట్టే 'కుంభకర్ణ' మత్స్యం

రక్కసుల్లోనూ మానిసుల్లోనూ ఉన్నట్లే చేపల్లోకూడా కుంభకర్ణజాతి మత్స్యాలున్నాయి. ఆ చేపపేరు డాలియాపైక్స్ అవి చుకోట్కా



అలాస్కా సరస్సుల్లోనూ బేరింగు సింధుశాఖలోనూ ఉంటాయి శీతాకాలంలో సరస్సుల్లోని నీరు గడ్డ కట్టినప్పుడు డాలియా ఆ మంచుగడ్డ మధ్యనే నిద్ర కుపక్రమించి వేసవి రాకతో సుదీర్ఘ నిద్ర మేల్కొంటుంది ఈ రకం చేపలకు సంబంధించిన మరికొన్ని విశేషాలను కూడా శాస్త్రజ్ఞులు యిటీవల కనుగొన్నారు.

నీటి ఉష్ణం +6 5 సెంటిగ్రేడ్ డిగ్రీలున్నప్పుడు డాలియా శరీర ఉష్ణం + 22 సెంటిగ్రేడ్ డిగ్రీలుంటుంది


ఒడ్డుపట్టిన మామూలు చేప గతి ఏమవుతుందో అందరికీ తెలుసు. అయితే డాలియా ఒడ్డుపైకెళ్ళి గడ్డిలో చాలాకాలం షికార్లు కొట్టిరాగలదు

## తుఫానుల సరఫరాదారు

యూరపు ఖండంమీదకు వీచే గాలి తుఫానులు అట్లాంటిక్ మహాసముద్రంలో ఉద్భవిస్తాయి అయితే ప్రపంచంలో తుఫానుల ప్రధాన సరఫరాదారు పసిఫిక్ మహాసముద్రం. ఏటా అందులో 1500 ప్రచండ ప్రభంజనాలు ఉద్భవిస్తాయి. భూగ్రహం మీద ఏటా ఏడువేల తుఫానులు మూడు-నాలుగు వేల ప్రతితుఫానులూ వీస్తున్నట్లు వాతావరణకేంద్రాలు తెలుపుతున్నాయి ఒక్క ఉత్తరార్థగోళంలోనే 20 తుఫానులు ఒకమారు సాగిపోగలవని తెలుస్తోంది శీతాకాలంలో తుఫానుల సంఖ్య తక్కువైనా వాటి తీవ్రతమటుకు జాస్తిగా వుంటుంది.

## చేపల కంటిపొరలు !

చేపల కంటి కటకాలలో పొరలుంటాయి ధన అధికార మదాంధతలచేత మనిషి కంటికి పొరలు కప్పినట్లుగా కాకుండా చేప కంటిపొరలు వాటి వయస్సునుబట్టి ఏర్పడ



తాయి ఎన్ని ఏళ్ళయితే అన్ని పొరలుంటాయి- ఈ పొరలనుబట్టి చేపలలో వయోభేదాలను నిర్ధారణ చెయ్యవచ్చుననీ ఇది వ్యాపారస్థాయిలో చేపల వేటకు తోడ్పడుతుందనీ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

సమర్పణ 'రాజేష్

# శరీరంలో నీరు : దాని లాభాలు

మన శరీరంలో ఎంతనీరుంటుంది ఆ నీటి వలన శరీరానికీ ప్రాణానికీ ఎంతప్రయోజనం

మన శరీరంలోఉన్న నీటిని ఓ సముద్రంగా వర్ణించాడు ఒక శాస్త్రజ్ఞుడు

ఒక్క బరువునుబట్టి చూస్తేనే మన శరీరం చాల భాగం నీటితో నిర్మింపబడిందని చెప్పవచ్చు శరీర బరువులో 60-70 శాతం బరువు నీటివని చెప్పవచ్చు కేవలం ఎముకల్లో 20 శాతం నీరుంటుంది మన రక్తంలో 95 శాతం నీరు ఈనీరు ఉప్పుగా ఉంటుంది.

ఈ ప్రపంచంలో 50 కోట్ల సంవత్సరాలక్రితం పుట్టిన మొదటి ప్రాణి నుండి సంక్రమించిన లక్షణం ఇది

ఈ నీరు రక్తనాళాల్లో ప్రవహిస్తుంది. శరీరంలో అణువణువునా ఉంటుంది అది ప్రతి సెల్ లోనూ ఉంటుంది. ఈ నీరు లేకుండా శరీరంలో ఏ భాగం జీవించజాలదు.

మన శరీరంలో నిత్యమూ ఏదో రసాయనిక మార్పు కొనసాగుతూనే ఉంటుంది. అదీగాక మనం ఏదైనా శారీరక శ్రమ చేసినప్పుడు కండరాలు వేడెక్కిపోతాయి ఈరెండింటివలనా ఉత్పన్నమయ్యే వేడికి మన శరీరం బూడిదకావలసిందే మరి కాని శరీరంలోవున్న నీరుండే దాని పుణ్యమా అంటూ మన శరీరం మామూలుగావుండి. సెల్సులోనూ, గ్రంధుల్లోనూ ఉండేనీరు అధిక వేడిని మింగేస్తుంది

ఈ నీరు షాక్ప్రూఫ్‌వలె పనిచేస్తుంది మెదడును షాక్‌నుండి మెదడులో ఉండేనీరు కాపాడుతుంది ఈ నీరేలేకుంటే ప్రమాదంలో ఓ చిన్న దెబ్బతగిలినా అది ప్రమాదకరంగానే తయారు కావచ్చు

మానవశరీరంలో ఉండేనీరు ద్రవరూపంలో ఎన్నో రసాయనిక పదార్థాలను మోసుకుపోతుంది. ఇంకా మరికొన్నింటిని ఆపుతుంది కండరాలనూ నరాలనూ చురుగ్గా పనిచేయించడానికి కావలసిన విద్యుత్ ప్రవాహాలను పంపేందుకు సోడియం పొటాసియం రసాయనాలను ఈ నీరు

శరీరానికి నిత్యం ఆహారం ఎలా అవసరమో నీరుకూడా అంత అవసరం. మామూలుగా మనం రోజుకు 50 ఔన్సులు నీరుగాని, పానీయాలుగాని తాగుతాము. మనం తినే ఆహార వస్తువులు నీరు లేనట్లు కన్పిస్తాయేగాని నిజానికి అందులోనూ నీరుంటుంది మాంసంలోనూ నీరుంటుంది ఆహారం ద్వారా మనం 30 ఔన్సుల నీరు శరీరంలోకి వెళతుంది మనిషికి రోజూ మూత్రం రూపంలో 50 ఔన్సుల నీరు పోతుంది ఊపిరితిత్తులూ చర్మం ద్వారా 0 ఔన్సుల నీరు పోతుంది ఈ నీరు చల్లదనాన్ని సమకూరుస్తుంది

అయితే మనిషి ఈవిధంగా పుచ్చుకునే నీరూ విడిచిపెట్టేనీరూ మానవ శరీరంలో ఉండే నీటిని గురించి సమగ్రమైన చిత్రాన్నివ్వదు

శరీరంలో నీరు క్రమంగా ద్రవరూపంలో యితర అంగాలకూ భాగాలకూ అందుతూంటుంది. ఉదాహరణకు ఒకరోజులో 37 గాలన్ల ద్రవం రక్తంనుండి వడపోత జరుగుతుంది మూత్రపిండాలు దానిని మరల పునరుద్ధరిస్తాయి

రోజూ శరీరంలో రెండుగాలన్ల నీరు ఉత్పత్తి అవుతుంది అనేక వనరులనుండి సేకరించిన 50 ఔన్సుల నీటిని సాలివరీగ్లాండ్లు (లాలాజల గ్రంధులు)నో రుతడి కావడానికి అరుగుదల క్రమం ప్రారంభం కావడానికీ అందిస్తుంది

మానవుని కడుపు రోజూ 50 ఔన్సుల అరుగుదల రసాలను తయారుచేస్తుంది లివర్ ప్రేవులూ పేన్‌క్రియాస్ (కడుపులోనికి పైత్యరసం మొదలగు వాటిని పంపే ద్వారాలు) గాఢ ప్రవాన్ని ఉత్పత్తి చేస్తాయి ఈ ద్రవమంతా ఉపయోగపడక మిగిలిన భాగం చివరకు కొంత ఘనపదార్థరూపంలో పెద్ద అంత్రోలికి వెళ్ళడమో ప్రేగులద్వారా తిరిగి శరీరానికి అందించడమో జరుగుతుంది

ఇటీవల ప్రయోగాలు తేల్చనంతవరకూ శరీరంలో శాశ్వతంగా నీరు ఉందనే విషయం తెలీదు

గొంతు ఎండిపోతూన్నదనిపించినపుడు మనం దాహం తీసుకుంటాం. దాహం కావాలని చెప్పే సంకేతాలు రక్తంలో ఉద్భవిస్తాయి మనం ఎండలో పనిచేసినప్పుడు రెండుపౌనుల నీరు చెమటరూపంలో పోయిందనుకోండి తత్ఫలితంగా రక్తం చిక్కపడుతుంది శరీరం పరిస్థితినీ శరీర ఉష్ణోగ్రతనూబట్టి రక్తం చిక్కబడినపుడు మెదడు కందిన సమాచారాన్నిబట్టి అది నోటికీ, గొంతుకకూ సంకేతం పంపిస్తుంది.

అక్కడ మన నాడీమండలం దాహం కావాలనే హెచ్చరికను చేస్తుంది మనం నీటిని తాగితే దాహం తీరుతుంది నీటి హెచ్చుతగ్గులు మళ్ళీ సరవుతాయి

ఉప్పు పదార్థాలు తిన్నపుడు దప్పికవుతుంది. దీనిక్కారణం మన శరీరంనుండి నీరు పోవడం వలనకాదు అదనపు ఉప్పుపదార్థాన్ని తీసుకోవడం.

చిత్రం ఏమంటే మన శరీరంలో నీరు సమతూకంలో ఉండటమేగాక ఆ నీటిలో ఉన్న ఉప్పు కూడా సమతూకంలోనే ఉంటుంది ఎప్పుడూ ఉప్పు 1 శాతం ఉంటుంది. ఈ ఉప్పు పదార్థమే శరీరంలో నీటిని సమతూకంలో ఉండేట్లు చేస్తుంది అందువలనమనంఉప్పునుతీసుకుంటే దానికితగిన నిష్పత్తిలో నీరుకావాలి.చెమట ఉప్పగా ఉంటుంది. చెమటద్వారా నీరు పోయినపుడు మనం ఉప్పునూ నీటినీ-రెంటిని అందించాలన్నమాట

## నీటికీ - ప్రాణానికీ సంబంధం

మానవునికి ఆహార వనరులకన్నా నీటి వనరులు తక్కువ చల్లటి గదిలో పడుకున్న మనిషి నీరు తీసుకోకుండా మహా బతికితే 12 రోజులు బతుకుతాడు అదే మనిషికి నీరిస్తూంటే రెండు నెలల పై చిలుకు ఉపవాసం చేయగలడు.

సైనికులు ఎడారిలోనో వైమానికులు సముద్రంలోనో చిక్కుపడిపోయినప్పుడు తమ శరీరంలో నీటిని ఎలా విలువ చేసుకోవాలన్నదే వారికి ఒక ప్రధాన సమస్య. అలా చేయకపోతే డీ హైడ్రేషన్ (శరీరంలో నీరుపోవడం) జరుగుతుంది అది ప్రాణానికి చాలా ప్రమాదకరం

విరేచనాలూ వాంతులూ అయినప్పుడూ ఏదైనా పెద్ద ఆపరేషన్ చేసినప్పుడూ ఎండదెబ్బ తిన్నప్పుడూ వైద్యులు సెలైన్ యివ్వడం మనం చూస్తు ఉన్నాం వేసవిలో చంటిపిల్లలను పెద్దవాళ్లు చాలా జాగ్రత్తగా గమనిస్తుండాలి వాళ్ళకు డీహైడ్రేషన్ చాలా చప్పున వచ్చేస్తుంది. అటువంటప్పుడు వెంటనే వైద్యునికి చూపించడం చాలా అవసరం

మన శరీరానికి రక్తం ఎంతముఖ్యమైన ద్రవపదార్థమో నీరు అంతకన్నా ఎక్కువ ముఖ్యమైంది.

—వెం. గా.

---

కొత్తగా పెళ్ళయిన యువతి తనకు విడాకు లిప్పించమని కోర్టువారిని కోరింది

జడ్జిగారు ఆ యువతిని అడిగారు

ఏమమ్మా ? నీవు విడాకులు కావాలని అడిగావు బాగానేవుంది కాని నీ భర్తను ప్రేమించి పెళ్ళిచేసికొన్నావు అంటే నీ భర్తలో ఏదోచూసి పెళ్ళిచేసికొన్నావు అవునా ?

అవును యువర్ ఆనర్ నా భర్తదగ్గర ఏదైతే చూసి ప్రేమించానో అదంతా ఆయన ఖర్చుపెట్టేశారు నాకు విడాకు లిప్పించండి అని ఆమె కోర్టువారిని ప్రార్థించింది

— డి వి రాఘవానంద్

---

వద్దన్న సుశీల మాటలు హోరుగాలిలో కలిసిపోయాయి.

రెండు సంవత్సరాల నిరంతర ప్రయత్నాలు విఫలమైన తర్వాత ఆకలిగొన్న సింహంలా అడుగు పెట్టే అవకాశం అకస్మాత్తుగా లభించింది

తలుపుమూసి బయటికొచ్చిన బాపిరాజు తుఫాను భీభత్సానికి బెదిరి వణుకుతూ వరండాలో చేరిన పాలపిట్టను మాటేసిన గండుపిల్లి నోటఃడటంచూసి అసహాయంగా నిట్టూర్చాడు

ఎప్పుడో నీళ్ళింకిపోగా నిస్తేజమైన ముసలి కళ్ళనుంచి రెండు వేడిబొట్లు రాలిపడ్డాయి

★